ప్రజాశక్తి

శనివారం 10 ఆగస్టు 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

శిబిరాలకు స్థానిక ఎమ్మెల్సీ ఓటర్లు

బెంగళూరులో వైసిపి శిబిరంలో ఉన్న పాడేరు ఏజెన్సీ ఎంపిటిసిలు

- గెలవాలన్న పట్టుదలతో వైసిపి, టిడిపి
- పలువురిని ఆకర్షించే పనిలో అధికార పార్టీ
- ఓటుకు ఐదు లక్షల ఆఫర్

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలుపొందేందుకు వైసిపి, టిడిపి ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ గెలవడానికి గట్టి ప్రయత్నం చేస్తున్నారు. నియోజకవర్గాల వారీగా గ్రామ స్థాయి నాయకులను వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పిలిపించుకుని విడివిడిగా మాట్లాడి విజయానికి పని చేయాలని కోరుతున్నారు. అరకు, పాడేరు నియోజకవర్గాల్లోని ఎంపిటిసి, జెడ్‌పిటిసి సభ్యులను ఇప్పటికే బెంగుళూరుకు తీసుకెళ్లారు. ఎన్నిక రోజు వారిని ఆయా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లి ఓటు వేసేలా వైసిపి ఏర్పాట్లు చేసింది. 838 ఓట్లలో 600కు పైగా వైసిపికి చెందిన ఎంపిటిసి, జెడ్‌పిటిసి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఉన్నారు. ఆ ఓట్లు చెక్కు చెదరకుండా వైసిపి అభ్యర్థికి పడేలా ఆ పార్టీ జాగ్రత్తలు తీసుకుంటోంది. సంఖ్య రీత్యా తక్కువ మంది కూటమి పార్టీలకు ఉన్నప్పటికీ గెలవాలన్న పట్టుదలతో టిడిపి ఉంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో వైసిపికి చెందిన కొంతమంది స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను ప్రలోభ పెట్టి గెలిచే పనిలో టిడిపి ఉంది. ఓటుకు ఐదు లక్షలు ఇవ్వడానికి అధికార పార్టీ సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. తమ పార్టీ ప్రజా ప్రతినిధులు టిడిపి వైపు చూడకుండా రెండు లక్షలు చొప్పున వైసిపి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

జంపింగ్‌లు

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తరువాత నుంచి చేస్తున్న ప్రయత్నాలలో కొంతమంది ఎంపిటిసిలు టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. మరికొంతమందిని చేర్చుకోవడానికి మంతనాలు చేస్తున్నారు. యలమంచిలి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు రాజాన శేషు, శిలపరశెట్టి ఉమ, బర్రె శివలక్ష్మి శుక్రవారం జనసేనలో చేరారు. మునగపాక మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు చింతాడ దేవి జనసేనలో గురువారం చేరారు. యలమంచిలి మాజీ వైసిపి ఎమ్మెల్యే యువి.రమణమూర్తి రాజు ముఖ్య అనుచరుడు కర్రి శివ శుక్రవారం అమరావతిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. తమ బలాన్ని కాపాడుకొనే పనిలో వైసిపి క్యాంపు నడుపుతుండగా, వైసిపి నుంచి వచ్చే వారితో క్యాంపు పెట్టాలని టిడిపి చూస్తోంది. అధికారంలోని కూటమి పార్టీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులెవరూ వైసిపికి వెళ్లే అవకాశం లేనందున టిడిపి అభ్యర్థిని బలపర్చే వైసిపి ప్రతినిధులతో శిబిరం నిర్వహించాలని టిడిపి భావిస్తోంది. కూటమి ఓట్లు టిడిపి అభ్యర్థికి పడేలా ఎమ్మెల్యేలకు చంద్రబాబు బాధ్యత అప్పగించారు. టిడిపి అభ్యర్థిని గెలిపించడానికి అనకాపల్లి బిజెపి ఎంపీ సిఎం రమేష్ సమన్వయం చేస్తున్నట్లు తెలిసింది.

వార్తలు 8లో..

హెచ్‌పిసిఎల్ గేటు వద్ద నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

హోరెత్తిన క్విట్ కార్పొరేట్ నిరసనలు

కేంద్ర బిజెపి ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై భగ్గుమన్న నాయకులు

అనకాపల్లి పట్టణంలో నిరసన తెలుపుతున్న రైతు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు

టిప్పర్‌ను ఢీకొన్న లారస్ ఫార్మా బస్సు : ఒకరు మృతి

▸ వార్త 5లో..

స్పేస్ టెక్నాలజీ వినియోగంతో మత్స్యరంగానికి మేలు

▸ వార్త 2లో..

విశాఖ పోర్టులో నేపాల్ బృందం పర్యటన

▸ వార్త 8లో..

డబ్బులడిగితే ఫిర్యాదు చేయండి

కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.శివానంద

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కెజిహెచ్‌లో ఇక లంచాలకు తావు లేదని, డబ్బులడిగిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.శివానంద తెలిపారు. ఆసుపత్రిలోని తన ఛాంబర్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కెజిహెచ్‌లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, డాక్టర్లు, రోగుల మధ్య అనుబంధం పెరిగేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోగులు ఆసుపత్రిలో పడుతున్న ఇబ్బందులు మీద ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. దీంతో కలెక్టర్ ఆఫీసులో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. రోగులకు ఏ ఇబ్బంది ఉన్నా 0891-2590100, 2590102 నెంబర్లకు ఫిర్యాదు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శివానంద

చేయవచ్చునన్నారు. ఆయుష్మాన్ డిజిటల్ మిషన్ కింద మెడికల్ రికార్డ్స్ నమోదు వల్ల రోగులకు ఎంతో ఉపయోగమన్నారు. రోగుల సహాయం కోసం ఎనిమిది కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బ్లడ్ రిపోర్ట్ కోసం రోగి వేచి ఉండకుండా వాట్సాప్ ద్వారా పంపే ఏర్పాటు చేసినట్లు మిగతా 2లో..

గిరిజన చట్టాలను రక్షించుకుంటాం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉన్న ఆదివాసీల మనుగడ కోసం రూపొందించిన గిరిజన చట్టాలను రక్షించుకుంటామని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఉద్ఘాటించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నుంచి ఈ నెల 15వ తేదీ వరకూ నగరంలోని ఎంవిపి.కాలనీలో ఉన్న గిరిజన భవన్‌లో తలపెట్టిన ప్రపంచ ఆదివాసీ వారోత్సవాలను వారు జెండా ఎగురవేసి ప్రారంభించారు. కార్యక్రమాలను విజయవంతం చెయ్యాలని సంఘం అధ్యక్షులు అంబిడి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. పాలకుల తీరుతో ఆదివాసీ చట్టాలకు ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో తాము సంఘటిత పోరాటాలతో వాటిని రక్షించుకుంటామన్నారు. తమ సమస్యలు, సాధక బాధకాలను ఆదివాసీ వారోత్సవాల్లో కూలంకుషంగా చర్చించి తగు నిర్ణయాలు, తీర్మానాలు చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ వ్యతిరేక నిర్ణయాలు

నినదిస్తున్న అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు

తీసుకుంటూ తమను తీవ్రంగా నష్టపరుస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయం నెలకొల్పుతామని హామీ ఇచ్చి తూతూమంత్రంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్నందువల్ల ఉద్యోగావకాశాలను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 1/70 చట్టాన్ని నీరుగార్చారని విమర్శించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రూడ సత్యారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డిప్పల సాంబమూర్తి, కార్యాలయ కార్యదర్శి సరమండ గీత, కొప్పు చిట్టిబాబు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

డబ్బులడిగితే ఫిర్యాదు చేయండి

తెలిపారు. బర్త్, డెత్ సర్టిఫికెట్ కోసం కూడా పలువురు ఇబ్బంది పడుతున్నారని, అటువంటివారికి ఆధార్ కార్డు వివరాల ఆధారంగా సర్టిఫికెట్ జారీ చేస్తామని స్పష్టం చేశారు. భౌతికకాయాలు మోసుకెళ్లే మహాప్రస్థానం వాహనాల డ్రైవర్లు, ఇన్‌ఛార్జులు, ఆఫీసర్ల నెంబర్లను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఆసుపత్రిలో ప్రతి వార్డును ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు ప్రారంభించామని తెలిపారు. అన్ని వార్డులలో ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి తాను స్వయంగా పర్యటించి రోగులకు, వారి సహాయకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని తెలిపారు. మీడియా సమావేశంలో ఆర్ఎంఒ డాక్టర్ ధవళ భాస్కరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

స్పేస్ టెక్నాలజీ వినియోగంతో మత్స్యరంగానికి మేలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రతికూల, ఆపద సమయంలో మత్స్యకారుల ప్రాణ రక్షణకు, వారి బోట్లుకు ఇస్రో రూపొందించిన ట్రాన్స్పాండర్లు అమరిక ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ సంయుక్తంగా 'మత్స్యరంగంలో స్పేస్ టెక్నాలజీ వినియోగం'పై శుక్రవారం ఉదయం భారత మత్స్య పరిశోధన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 23న జరుగనున్న జాతీయ అంతరిక్ష దినోత్సవం వేడుకల ముందస్తు కార్యకలాపాలలో భాగంగా ఈరోజు ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మత్స్యకారులకు ఉపయోగపడేలా ఇస్రో రూపొందించిన ఈ ట్రాన్స్పాండర్లు ప్రతి మోటరైజ్డ్, మెకనైజ్డ్ బోటు యజమానీ వినియోగించాలని అన్నారు. అవి పూర్తి ఉచితమని పేర్కొన్నారు. పడవ లోపల అమర్చిన బజర్ నొక్కడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మత్స్యకారులను అప్రమత్తం చేయవచ్చునన్నారు. ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా అధికారి డి.బామిరెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్పాండర్ల వినియోగంపై బోటు యజమానులకు అవగాహన కల్పించారు. జాయింట్ డైరెక్టర్ ఫిషరీస్ జి.విజయ, జూనియర్ ఫిషరీస్ సైంటిస్ట్ జివిఎ ప్రసాద్, అవెంటల్ సీనియర్ ఇంజినీర్ గజానం ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

జాతీయ జెండా ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకులు

క్విట్ ఇండియా ఉద్యమం.. స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నాటి క్విట్ ఇండియా ఉద్యమం ఎంతో స్ఫూర్తిదాయకమైందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు వజ్రపతి శ్రీనివాస్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయం వద్ద క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సత్తిరెడ్డి, గుత్తుల శ్రీనివాస్, బొమ్మిడి గంగాధర్, సోడదాసి సుధాకర్, చెల్లుబోయిన నాయుడు పాల్గొన్నారు.

పేరు మార్చబడినది

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా పేరు **అభినాష్ రమేష్, తండ్రి షణ్మువం రమేష్‌**ను ఈ రోజు నుండి నా పేరు **అభినాష్ రమేష్ తండ్రి షణ్ముగం రమేష్** ఆధార్ నెంబర్. 8492 7417 3902. గా మార్చబడినది.

ఇట్లు.. **అభినాష్ రమేష్, తండ్రి షణ్ముగం రమేష్**
డోర్ నెం.: 27-8-308/డి7,
TF-401, శ్రీ క్యాస్టల్ అపార్ట్మెంట్,
స్పెన్సర్ దగ్గర, వార్డ్ నెం. 61,శ్రీనగర్,
గాజువాక, విశాఖపట్నం-530026.
ఫోన్ : 93463 80239

CHANGE OF NAME

Respected to all. I intimate that I **ABHINASH RAMESH** S/o. **SHANMUVAM RAMESH** to day onwards my name is changed to **ABHINASH RAMESH** S/o. **SHANMUGAM RAMESH** Aadhar No.8492 7417 3902.

Yours faithfully
ABHINASH RAMESH
S/o **SHANMUGAM RAMESH**
Dr. No. 27-8-308/D7,TF- 401,
SRI CASTLE APPARTMENT
NEAR SPENCERS, WARD NO.
61,SRINAGAR, GAJUWAKA,
VISAKHAPATNAM - 530026.
Phone: 93463 80239

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డాక్టర్ పోలా భాస్కర్ అన్నారు. విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో శుక్రవారం ట్రైనింగ్ ఆఫ్ టీచర్స్ (టిఒటి) ఆన్ క్రియేటివ్, కన్టెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్ఆర్‌సిలో ఉన్న రికార్డింగ్ స్టూడియోను ఉపయోగించుకుని నాణ్యమైన 'ఈ-కంటెంట్'ను తయారు చేయాలని అధ్యాపకులకు సూచించారు. తద్వారా విద్యార్థులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల, రిసోర్స్‌పర్సన్‌లు డి.అరుణ పద్మ, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ బి.హైమావతి పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ వసతి గృహంలో కలెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎంవిపి.కాలనీలో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం మధ్యాహ్నం కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి వసతులపై విద్యార్థులతో మాట్లాడారు. బియ్యం స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతి రోజూ భోజన మెనూను కచ్చితంగా అమలు చేయాలని, లేకుంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.

కేరళ వరద బాధితులకు విరాళం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం మద్దిలపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ హైవేపై ఉన్న తోపుడు బండ్ల కార్మికులు శుక్రవారం విరాళాలు సేకరించారు. ప్రజలు రూ.2350ను విరాళాల రూపంలో అందించారు. కార్యక్రమంలో సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు, సీనియర్ నాయకులు అనపర్తి అప్పారావు, కుమారి పాల్గొన్నారు.

నిబద్ధత కలిగిన నేత బుద్ధదేవ్

పాడేరు : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడని సిపిఎం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంతాప సభను పార్టీ మండల కార్యదర్శి ఎల్.సుందర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు.

దేవిశ్రీకి సన్మానం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎయు టిఎన్ఎల్ సమావేశ మందిరంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీను సన్మానించారు. ఎయు రిజిస్ట్రార్ కిషోర్ బాబు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంవిఆర్.రాజు, తెలుగు శాఖ అధ్యక్షులు, జె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

O.S 719/2023

Between:
I. The Plaintiffs Are: **1. Peetala Sahadevudu, 2. Gudala Krishna, 3. Jillellamudi Venkata**
II. The Defendants Are : **1. Bheesetty Paradesi, 2. Smt. Pulamarasetty Lakshmi, 3. Smt. Pulamarasetty Manga, 4. Smt. Pulamarasetty Kunchamma,** W/o Mutyalu, residing at 1-21, Krindhi Veedhi, Yellapuvanipalem, Visakhapatnam-530027. **5. Sri Pulamarasetty Ramana, 6. Sri Pulamarasetty Srinu Surya Prakasa Rao, 7. Smt. Pulamarasetty Padma, 8. Sri Palivela Trimurthulu,**

Whereas the above plaintiff has filed the above suit as well as in **I.A 225/2023** against you for the reliefs mentioned therein. Whereas it is found to the satisfaction of Honourable Court that the **Defendant no.4 (Smt. Pulamarasetty Kunchamma, W/o Mutyalu, Hindu, Aged 58 years, residing at 1-21, Krindhi Veedhi, Yellapuvanipalem, Visakhapatnam-530027)** have been evading consistently the receipt of summons in the above proceedings. Hence, the Honourable Court was pleased to direct substitute service of summons to defendant no.4 by way of publication in this newspaper.

Take notice that in the above proceedings Defendant no.4 **(Smt. Pulamarasetty Kunchamma)** is hereby directed to appear before the **Honourable III Addl. Junior Civil Judge Court, Visakhapatnam on 18-09-2024 at 10.30 A.M** either in person or through an Advocate failing which the matter will be decided in your absence by this Honourable court.

(By order of the Hon'ble Court)
Duppala Appa Rao, Advocate,
Off: D.No. 28-4-6, Yellamma Thota, Besides B.B.R Packers & Movers, Bommana Back side Road, Dabagardens, Visakhapatnam-530020, A.P.

IN THE HONOURABLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P. 79/2024 in O.S.191/06

Between:
P.V.Sasibhushana Rao . . . D.Hr./Plaintiff
And:
Ch.Rama Raju & another . . . J.Drs./Defts.

NOTICE BY ORDER

To
1.Sri Cherukuri Rama Raju
S/o. Late Narayana Murthy garu
Resident of Plot No.76,
Sector-11, MVP Colony
Visakhapatnam
2. DSVSSSN Ramabhadra Raju
S/o Satyanarayana Raju garu,
resident of Plot No.35,
Prasanthi Nagar, Peda Waltair,
Visakhapatnam-17

You are hereby informed to appear in person or through your advocate before the above **Honourable court on 12-9-2024 at 10-30 AM** and submit your objections if any in execution in the above proceedings. Else the above E.P. will be decided and ordered in your absence.

P.RAMAKRISHNA
Advoate for the D.Hr.
Visakhapatnam
Dt : 9-8-2024

IN THE HONOURABLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P. 80/2024 in O.S.197/06

Between
M.Vasantha Lakshmi . . . D.Hr./Plaintiff
And:
Ch.Rama Raju & another . . . J.Drs./Defts.

NOTICEBY ORDER

To
1.Sri Cherukuri Rama Raju
S/o. Late Narayana Murthy garu
Resident of Plot No.76,
Sector-11, MVP Colony
Visakhapatnam
2. DSVSSSN Ramabhadra Raju
S/o Satyanarayana Raju garu,
resident of Plot No.35,
Prasanthi Nagar, Peda Waltair,
Visakhapatnam-17

You are hereby informed to appear in person or through your advocate before the above **Honourable court on 12-9-2024 at 10-30 AM** and submit your objections if any in execution in the above proceedings. Else the above E.P. will be decided and ordered in yourabsence.

P.RAMAKRISHNA
Advoate for the D.Hr.
Visakhapatnam
Dt : 9-8-2024

IN THE HONOURABLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P. 82/2024 in O.S.196/06

BBetween:
B. Ramamohana Rao . . . D.Hr./Plaintiff
And:
Ch.Rama Raju & another . . . J.Drs./Defts.

NOTICE BY ORDER

To
1.Sri Cherukuri Rama Raju
S/o. Late Narayana Murthy garu
Resident of Plot No.76,
Sector-11, MVP Colony
Visakhapatnam
2. DSVSSSN Ramabhadra Raju
S/o Satyanarayana Raju garu,
resident of Plot No.35,
Prasanthi Nagar, Peda Waltair,
Visakhapatnam-17

You are hereby informed to appear in person or through your advocate before the above **Honourable court on 12-9-2024 at 10-30 AM** and submit your objections if any in execution in the above proceedings. Else the above E.P. will be decided and ordered in your absence

P.RAMAKRISHNA
Advoate for the D.Hr.
Visakhapatnam
Dt : 9-8-2024

IN THE HON'BLE COURT OF THE SPECIAL MAGISTRATE- VII AT: VISAKHAPATNAM
S.T.C. 4968/2023

Between:
Sri Velagala Sai Charan Reddy ...Complainant
And:
Smt. Medari Vishwa Chaithanya ...Accused

NOTICE

To,
The Accused:
Smt. Medari Vishwa Chaithanya,
W/o. Virendar Kanparti,
R/at D.No.50-84-12/3,
Chaitanya Super Market,
Opp. to Lakshmi Ganesh Temple,
Seethammapeta,
Visakhapatnam-530013.

Please take notice that the above named complainant filed the above petition against you and the matter stands posted to **02-09-2024** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **02-09-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
KVV LAW FIRM
(K.V. VISWANATH & Co.)
Advocates,
Visakhapatnam,
Cell: 9866669616.

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 820/2023

Between:
State Bank of India, **SME Centre**
Visakhapatnam,
Rep. by its Manager ...Plaintiff
And:
M/s. Sri Yerukumamba Enterprises, Rep. by its
Prop. Mrs. Gaddi Bharathi ...Defendant

SUMMONS

To, **The Defendant:**
M/s. Sri Yerukumamba Enterprises, Rep. by its
Prop. Mrs. Gaddi Bharathi,
W/o. Ramesh, D.No.43-1-17(1),
Nandagiri Nagar, Akkayyapalem,
Visakhapatnam-530016.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **21-08-2024** for your appearance on that day at **10:30 A.M.**, you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, exparte.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI,
Advocate, Balaji Nagar,
Siripuram, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.147/2024

Between:
State Bank of India,
SARW, RACPC-1,
Visakhapatnam, Rep. by its
Chief Manager ...Plaintiff
And:
Sri Dunna Chandra Sekhar ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Sri Dunna Chandra Sekhar,
S/o. Suryanarayana,
R/at 1-128-88, F-Block,
Flat-G4, Sri Varshini Apartments,
Appannapalem, Vepagunta,
Visakhapatnam-47

Please take notice that the plaintiff filed the above suit i.e. O.S. 147/2024 for recovery of Car Loan amount borrowed by the defendant and the above matter stands posted to **23-08-2024** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **23-08-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
BEVARA (K) DEEPTHI SREE,
Advocate
48-5-52, Srinagar,
Visakhapatnam-16.

ఆక్రమిత భూముల్లో హెచ్చరిక బోర్డులు

అరిలోవలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ఆరిలోవ : 10వ వార్డు తోటగరువు ఎర్నిమాంబ గుడి ఆనుకొని ఉన్న పశు సంవర్ధక శాఖకు చెందిన స్థలంలో శుక్రవారం రెవెన్యూ, సచివాలయ సిబ్బంది హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసారు. ఇటీవల తోటగరువు, ఎర్నిమాంబ గుడిని ఆనుకొని, చినగదిలి సర్వే నెంబరు 72లోని పశుసంవర్ధక శాఖకు చెందిన సుమారు 10 సెంట్లు ఖాళీ స్థలాన్ని కొంత మంది ఆక్రమించి, స్థలాన్ని చదును చేసి అక్కడ కొన్ని బడ్డీలు, గుడికి సంబంధించిన నిర్మాణాలు చేపట్టారు. దీనితో పశు సంవర్ధక శాఖ స్పందించి నిర్మాణాలు చేపట్టిన యజమానులకు నోటీసులు జారీ చేసారు. శుక్రవారం రెవెన్యూ, సచివాలయ సిబ్బంది సహాయంతో ఆక్రమిత స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన బడ్డీలు, నిర్మాణాలను తొలగించాలని హెచ్చరించారు. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సతీష్, చినగదిలి ఆర్ఐ ప్రవీణ్, సచివాలయం ఆర్ఐ మౌనిక హెచ్చరిక బోర్డులు ఏర్పాటులో పాల్గొన్నారు.

నీలగిరి మొక్కలు పీకేసిన అధికారులు

ఆనందపురం: మండలంలోని పందలపాక పంచాయతీ బాకురుపాలెంలో ఆక్రమణకు గురైన బోడిమెట్ట కొండపై శుక్రవారం రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్యాంసుందర్ మాట్లాడుతూ బాకూరుపాలెంలో సర్వే నెంబరు 3లో బోడిమెట్ట కొండపై కొంతమంది ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్రమంగా నీలగిరి, ఇతర మొక్కలు నాటుతున్నట్లు తమకు సమాచారం వచ్చిందని, ఈ మేరకు పరిశీలించి, ఆక్రమిత స్థలంలో నాటిన మొక్కలను తొలగించామన్నారు.

ఆనందపురంలో నీలగిరి మొక్కలు పీకేస్తున్న అధికారులు

హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమణకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా, దౌర్జన్యంగా ప్రభుత్వ భూముల ఆక్రమణకు పాల్పడితే, వారి జిరాయితీ భూములను డిస్ప్యూట్‌లో పెడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా విఆర్ఒ శ్రీనివాసరావు విఆర్ఎలు ఆక్రమిత స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు

ఇన్సూరెన్స్ లేని 12 వాహనాలపై కేసులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: ఇన్సూరెన్స్‌లేని వాహనాలపై రవాణాశాఖ అధికారులు కొరడా ఝులిపించారు. శుక్రవారం అర్‌టి.సి కాంప్లెక్, మద్దిలపాలెం, మధురవాడ, ఆనందపురం తదితర ప్రాంతాలలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో బీమా లేన 12 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రాజారత్నం తెలిపారు. మోటారు వాహనాల చట్టం సెక్షన్ 196 ప్రకారం థర్డ్ పార్ట్ ఇన్సురెన్స్ కలిగి ఉండాలన్నారు. తనిఖీలలో ఎంవిఐలు బి.బాలాజీ రావు, బి.రాజారావు, ఐ.మాధవి, ఎఎంవిఐ ఎంఎస్‌వి ప్రకాశరావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల కమీషన్, విజయవాడ
E.A. 15 / 2023 in C.C. 44 / 2018

వాది:
దేవరకొండ లక్ష్మీనారాయణ మరియు 2 ఇతరులు . . . డిక్రీహోల్డర్లు/కంప్లైనెంట్స్
అండ్:
M/s. శ్రీలక్ష్మిగణపతి కన్‌స్ట్రక్షన్స్ & డవలపర్స్ వారి తరుపున ప్రొప్రైటర్ అయిన కె.వి.శివరామకృష్ణ @ శివరాజు . . . జడ్జిమెంట్ డెటార్ / అపోజిట్ పార్టీ

పబ్లిక్ నోటీసు

టు:
M/s. శ్రీలక్ష్మిగణపతి కన్‌స్ట్రక్షన్స్ & డవలపర్స్ వారి తరుపున ప్రొప్రైటర్ అయిన కె.వి.శివరామకృష్ణ @ శివరాజు, తండ్రి సాయిబాబు, హిందూ, వయస్సు 47 సం॥లు నివాసం డో.నెం. 54-10-22/5, అఫీషియల్ కోలనీ, మద్దిలపాలెం, ఇసుకతోట, విశాఖపట్నం.

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయ్యి ఉన్నారు. పైనుదహరించిన నెంబరు సి.సి.నెం. 44/2018లో కోర్టు వారు మీపై ఆర్డరు జారీ చేయడం జరిగినది. చెప్పిన ఆర్డరు దరిమిలా మీకు ఆర్డరు ప్రకారం ఆరు (6) నెలలు సమయం కూడా ఇవ్వడం జరిగినది. కావున మీరు అమలు పర్చనందున ఈ.ఏ.నెం. 15/2023 కోర్టు వారి ముందు వేయడం జరిగినది. సదరు కేసులో మీపై ఎన్నిసార్లు నోటీసు పంపిననూ మీరు అందుకోనందున, సదరు కోర్టు వారు మీపై పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు యిచ్చుటకు ఆర్డరు చేసియున్నందున, మీరు **తే: 29-08-2024దిన** సదరు కోర్టు వారి ముందు **ఉదయం 10-30 గం॥లకు** వ్యక్తిగతంగా గాని, మీ తరుపు న్యాయవాదిగారి ద్వారా గాని హాజరయ్యి మీకు గల వాదోపవాదనలు మరియు ఆక్షేపణలు అభ్యంతరములు తెలియపరచుకోవలసిందిగా కోరడమైనది. లేనియెడల ఈ పరోక్షమున తీర్మాణము జరుపబడును.

Visakhapatnam Dt. 9-8-2024
M.S.MADHAV
Advocate

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి- సీతమ్మధార : పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందనిగ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. శుక్రవారం ద్వారకానగర్ బివికె కళాశాలలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ సమావేశంలో మాట్లాడుతూ, వాతావరణంలో కర్బన ఉద్గారాల శాతం పెరగడంతో ఆక్సిజన్ తగ్గి మానవ మనుగడ ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి ఉందన్నారు. మొక్కలను నాటి వనాలను పెంచాలని, సముద్రాలను పరిరక్షించుకోవాలని, తద్వారా జీవవైవిధ్యంతోపాటు పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుందన్నారు. వాతావరణ శీతోష్ణస్థితి వేడెక్కకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. బివికె డిగ్రీ కళాశాల సంస్థ కార్యదర్శి రామ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల ందరూ పర్యావరణహితంగా జీవించాలని, దానికోసం ప్రకృతి వనరుల పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రకృతిని విధ్వంసం చేస్తే సమస్త జీవరాశి మనగడకు ముప్పు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.గోవిందరావు ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రత్నశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE VIZIANAGARAM
OS 486/2019

Between:
P. Rajasekhar ....Plaintiff
And :
I. Deepika and 5 others ....Defendants

NOTICE

D3- M/s Tirumala Balaji Logistics, reptd by its Managing Partner Sanna Reddy Sudheer Kumar S/o Prabhakara Reddy, R/at 49-17-8, Flat No. E1, Sai Krishna Apartments, Near Lalitha Temple, Lalitha Nagar, Akkayyapalem, Visakhapatnam.
D4- Pogunul Srinivasulu Kalyan Chakravarthi, S/o late P. Srinivasulu, R/at Flat No-301, Dr No. 6-21-11/2, Sky Line Vaibhavam Apartment, East Point Colony, Chinawaltair, Visakhapatnam Dist.
D6- M/s GSR Constructions rept by its Prop. Guduru Srinivasa Reddy, S/o Sundar Rami Reddy, R/at Flat No. 101, Luck Home Apartments, Road No.1, Mallikarjuna Nagar Colony, old Bounpally, Secundrabad.

పై నెంబరు దావాను వాది దాఖలు చేసుకున్నారు. మీకు నోటీసు అందజేసేందుకు ప్రత్యామ్నాయంగా పేపరు పబ్లికేషన్ ద్వారా **తే 29-8-2024ది ఉదయం 10-30 గం॥**లకు వాయిదా అయి ఉన్నది. కావున మీరుగాని, మీ తరపు లాయరు ద్వారా గాని కోర్టుకి హాజరై మీకున్న ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనిచో మీపై పరోక్షంగా వున్న ఆధారాల మేరకు తీర్మానం జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

D.N.Murty
P.Dhananjaya Rao
Advocates, Vizianagaram -2,
Cell : 9440711430

యుద్ధోన్మాదాన్ని నియంత్రించాలి

ప్రజాశక్తి- సీతమ్మధార : పశ్చిమాసియాలో యుద్ధవాతావరణం, ఉద్రిక్తతలను తగ్గించి, సమస్య సామరస్యంగా పరిష్కరించేందుకు ఐక్యరాజ్యసమితి చొరవ చూపాలని ఇస్కాఫ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ భవనంలో యుద్ధం వద్దు, శాంతి ముద్దు నినాదంతో నిర్వహించిన హిరోషిమా, నాగసాకి డే సందర్భంగా ఇస్కాఫ్ కార్యదర్శి జెవి ప్రభాకర్, 1945 ఆగస్టు 6,9 తేదీల్లో హిరోషిమా, నాగసాకిల్లో రెండుచోట్ల జరిగిన అణుబాంబు దాడిలో దాదాపు ఆరులక్షల మంది మృత్యువాత పడ్డారన్నారు. నేడు ఇజ్రాయేల్, పాలస్తీనా, అలాగే రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం జరుగుతోందన్నారు. ఆయుధవ్యాపారం కోసమే అగ్రరాజ్యం అమెరికా యుద్ధాలను ప్రోత్సాహిస్తోందన్నారు. ఇజ్రాయేల్ పాలస్తీనా యుద్ధంలో లక్షలమంది నిరాశ్రయులుకాగ, రెండేళ్లుగా సాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో మహిళలు, చిన్నారులు వేలసంఖ్యలో మృత్యువాత పడ్డారని, ఉక్రెయిన్‌లో అనేక పట్టణాలు నామరూపాల్లేకుండా పోయాయన్నారు. యుద్ధాలతో ఆర్థికసంక్షోభం వస్తుందని, వేలల్లో మరణాలు, లక్షల్లో నిరాశ్రయులై ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మృగ్యమౌతాయన్నారు. ఈనేపథ్యంలో యుద్ధాలు జరగకుండా ఐరాస గట్టిచర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎఎంసి అధ్యక్షులు బి.కల్యాణ్‌రావు, గౌతంబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహంపై దాడి హేయం

ప్రజాశక్తి- తగరపువలస : విజయవాడ నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహంపై గురువారం రాత్రి దాడికి పాల్పడిన టిడిపి మూకలపై తక్షణమే చట్టపరమైన కఠినచర్యలు చేపట్టాలని కోరుతూ శుక్రవారం స్థానిక జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి నాయకులు నిరసన చేపట్టారు. పిఎసిఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు మాట్లాడుతూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. వైసిపి ఒకటో వార్డు అధ్యక్షుడు జగుపిల్ల ప్రసాద్ మాట్లాడుతూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మాజీ కౌన్సిలర్ జివి రమణ, వైసిపి ఎస్‌సి సెల్ నాయకులు పందిరి విజయ్‌కుమార్, ఎస్ ప్రసన్న ఇలాంటి ఘటనలతో దళితుల ఐక్యతను దెబ్బతీయాలనుకోవడం అవివేకమన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి నేతలు

భీమిలిలో... జివిఎంసి మూడో వార్డులో అంబేద్కర్ విగ్రహానికి వైసిపి నేతలు పాలాభిషేకం చేసి, అనంతరం నిరసన చేపట్టారు. మూడో వార్డు పార్టీ అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు, పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎ సూర్య ప్రకాశ రావు, వి.కొండబాబు, పి ఎర్రయ్యరెడ్డి, కోండ్రు రామసూరప్పుడు తదితరులు పాల్గొన్నారు

భీమునిపట్నం : విజయవాడలో అంబేద్కర్ విగ్రహంపై దాడిపై నాలుగోవార్డు కాపులుప్పాడ అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి నేతలు కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షులు పాల రమణారెడ్డి, ఈశ్వరరెడ్డి, సత్యం పాల్గొన్నారు

అందరూ ఖండించాలి

విశాఖ కలెక్టరేట్: విజయవాడలో అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం వద్ద శిలాఫలకాల పై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరును తొలగించడాన్ని నిరసిస్తూ 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఎల్‌ఐసి దరి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. టిడిపి ప్రోద్బలంతోనే అంబేద్కర్ ను అవమానించారని నిరసించారు. బాధ్యులను గుర్తించి,కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నేరాలు ఘోరాలు

క్వారీ చెరువులో యువకుడి మృతదేహం

ప్రజాశక్తి - ఆరిలోవ : బిఆర్‌టిఎస్ రోడ్డులోని కేంద్రకారాగారం ఎదురుగా గల రామకృష్ణాపురంలో క్వారీ చెరువులో శుక్రవారం సాయంత్రం యువకుడు మీతదేహాన్ని స్థానికులు గుర్తించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఆరిలోవ ఎస్ఐ కృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని చెరువులో తేలుతున్న మృతదేహాన్ని బయటకు తీసి కెజిహెచ్‌కు తరలించారు. మృతి చెందిన యువకుడు హెచ్‌బి కాలనీకి చెందిన సాయినాధ రెడ్డిగా గుర్తించారు. బోర సాయినాధ రెడ్డి(27) హెచ్‌బి కాలనీలో తన కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నట్టు పోలీసులు సమాచారం. మృతుడు సాయినాధ రెడ్డి తండ్రి శేషు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరిలోవ ఎస్ఐ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బావిలో వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి -మధురవాడ : పిఎం.పాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓజోన్ వ్యాలీ వద్ద బావిలో అనుమానాస్పదరీతిలో మృతి చెందిన వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పిఎంపాలెం సిఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు నగరంలోని పూర్ణమార్కట్ పండా వీధికి చెందిన కాకర అప్పారావు (41), గా మంగమారిపేట వద్ద ఉన్న ఓ వాటర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. అతను అనుమానాస్పదరీతిలో బావిలో శవమై కనిపించాడు. మృతుడు బావి వద్దకు ఎందుకు వచ్చాడో, మృతికి కారణాలపై పోలీసులు ఆరా తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి కెజిహెచ్‌కు తలరించారు.

పనోరమా హిల్స్‌లో వైద్యుల ఇంట్లో చోరీ

25తులాల బంగారం, రూ.పది లక్షల నగదు అపహరణ

ప్రజాశక్తి -మధురవాడ: కట్టుదిట్టమైన భద్రత, సిసి కెమెరాల నిఘా, అన్ని ద్వారాల వద్ద సెక్యూరిటీతో ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న పనోరమా హిల్స్‌లో దొంగతనం జరగడంతో కాలనీవాసులు అవాక్కయ్యారు. మధురవాడలో పనోరమా హిల్స్‌లో గురువారం రాత్రి ఓ విల్లాలో చోరీ జరిగింది. నేరా విభాగ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పనోరమా హిల్స్ లో 43ఏ నెంబర్ గల విల్లాలో కె.వెంకటేశ్వరరావు, సంధ్యాదేవి వైద్యదంపతులు నివాసం ఉంటున్నారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు భీమవరంలో ఉన్న వారి బంధువు మృతి చెందడంతో ఇంటికి తాళాలు వేసి అక్కడకి వెళ్లారు. అదే రాత్రి దొంగలు ఇంటి ప్రధాన ద్వారానికి ఉన్న తాళం విరగ్గొట్టి , ఇంట్లో ఉన్న సుమారు 25 తులాల బంగారం వస్తువులు, రూ 10 లక్షల నగదు చోరీ చేసినట్లు బాధితులు సంధ్యాదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకున్న పీఎం పాలెం నేరా విభాగం పోలీసులు, సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్‌టీం సాయంతో ఆధారాలను సేకరించారు. కాలనీలో ఉన్న సిసి టీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నట్లు ఎస్సై రంభ శ్రీనివాసరావు తెలిపారు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

నేరాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి -భీమునిపట్నం : నేరాల నివారణపై శుక్రవారం తగరపువలస, భీమిలి తదితర ప్రాంతాల్లో నేర విభాగం ఎస్ఐ సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. దీనికి సంబంధించిన పోస్టర్లు అతికించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇళ్లు విడిచి క్యాంపులకు వెళ్లినపడు ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఆన్‌లైన్‌లో వివరాలను రిజిష్టర్ చేసుకోవాలని సూచించారు. తద్వారా ఆయాఇళ్లపై పోలీసుల నిఘా ఉంటుందని, ఎటువంటి చోరీలు జరిగితే పోలీసులకు హెచ్చరికలు వచ్చి వాటిని నియంత్రించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సిసి కెమెరాను ఇంటి వద్ద అమర్చుకుంటే ఎంతో ఉపయోగమని స్పష్టం చేశారు

పాఠశాల విద్యాకమిటీ ఎన్నిక వాయిదా

ప్రజాశక్తి -పద్మనాభం. మండలంలోని కె.కొవ్వాడ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు వాయిదాపడ్డాయి. అధికార పార్టీలో గ్రూపు రాజకీయాలతో తల్లిదండ్రులందరూ పాఠశాలకు వచ్చినప్పటికీ, తర్వాత వారిలోవారే గొడవలు పడి మూకుమ్మడిగా బయటకు వెళ్లిపోవడంతో అనివార్యంగా ఎన్నిక వాయిదా పడింది. దీనిపై పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసులు సర్దిచెప్పాలని ప్రయత్నించినప్పటికీ, వినకపోవడంతో ఎన్నిక వాయిదా వేశారు.

బుద్ధదేవ్ మరణం తీరని లోటు

బుద్ధదేవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మూర్తి తదితరులు

ప్రజాశక్తి- తగరపువలస: సిపిఎం సీనియర్ నేత, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పార్టీకి, పేద ప్రజలకు తీరని లోటని సిపి ం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద బుద్ధదేవ్ మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం నిర్వహించిన సంతాపసభలో మూర్తి మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచి ఉద్యమాల్లో ఉంటూ మార్క్సిస్టు పార్టీ నిర్మాణ దశ నుంచి అంచెలంచెలుగా ఎదిగారన్నారు. 11 ఏళ్ల పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసి బెంగాల్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రవ్వ నరసింగరావు, ఎస్ అప్పలనాయుడు, కె నాగరాణి, భాగం లక్ష్మి, పలువురు ఆటో, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

బిఎస్‌పి జిల్లా అధ్యక్షునిగా శివప్రసాద్

శివప్రసాద్

ప్రజాశక్తి -సీతమ్మధార: బహుజన సమాజ్‌వాదీ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులుగా పెదపెంకి శివప్రసాద్‌ను నియమించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా తనపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బి పరంజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో బహుజన సమాజ్‌వాదీ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, అందరినీ సమన్వయం చేసుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతానన్నారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

గర్భిణులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి -ఆనందపురం : స్థానిక పిహెచ్‌సిలో పిఎంఎంఎస్‌వై కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 60 మంది గర్భిణులకు వైద్యాధికారి డాక్టర్ గంగునాయుడు, డాక్టర్ షహనాజ్ సాధియా ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రతినెలా 9వ తేదీన నిర్వహించిన ఆరోగ్యతనిఖీల్లో భాగంగా గర్భిణులకు పరీక్షలు చేశారు. ఈసందర్భంగా డాక్టర్ గంగునాయుడు మాట్లాడుతూ, గర్భిణులు ప్రతినెలా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని, రక్తహీనత ఉంటే వైద్యుల సూచనల మేరకు ఐరన్ మాత్రలు మింగడంతోపాటు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. హైరిస్క్ గర్భిణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరవ నెల గర్భం నుంచి రెగ్యులర్‌గా ఆరోగ్యపరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పాటించడం ద్వారా సుఖప్రసవంతోపాటు తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిహెచ్‌సిలో ప్రతినెలా 9,10తేదీల్లో గర్భిణులకు పిఎంఎస్‌వైలో ఆరోగ్య తనిఖీలు చేస్తామన్నారు. అనంతరం అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో సిహెచ్ఒ పి.సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమోహన్, పార్వతమ్మ, స్టాఫ్‌నర్సు రాజేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ ఈశ్వరరావు, ఫార్మసీ ఆఫీసర్ జయకుమార్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

దళితుల సామాజికాభివృద్ధికి

కేంద్ర బడ్జెట్ కేటాయింపులు సవరించాలి

అఖిలపక్ష దళిత సంఘాల నాయకులు డిమాండ్

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న అఖిలపక్ష దళిత సంఘాల నేతలు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: షెడ్యూల్ కులాలను సామాజికాభివృద్ధికి కేంద్ర బడ్జెట్లో కేటాయింపులను సవరించాలని దళిత సంఘాల సమన్వయ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో మీడియా సమావేశంలో డిమాండ్స్‌తో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మద్దెల సుబ్బన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరకోటి చిరంజీవి, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జెవి ప్రభాకర్, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు బొడ్డ కళ్యాణ్‌రావు మాట్లాడుతూ, ప్రభుత్వరంగ ప్రైవేటీకరణను ఆపి, బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ప్రైవేటురంగంలో దళితులకు రిజర్వేషన్లు కల్పన బిల్లు పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ కులాల అభివృద్ధికి నిధుల కేటాయింపు, వినియోగాన్ని నిర్ధారించడానికి జాతీయస్థాయిలో సబ్‌ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలన్నారు. విద్యా ఉపాధి పారిశ్రామిక రంగాలలో షెడ్యూల్ కులాల వారి భాగస్వామ్యం, సాధికారతను మెరుగుపరచడానికి తగు వనరులను అందివ్వాలని కోరారు. ప్రమోషన్లలో రిజర్వేషన్ల రాజ్యాంగ పరిరక్షణను అనుసరించాలన్నారు. దళితులపై అఘాయిత్యాలు జరగకుండా నిరోధించడానికి ఎస్‌సి, ఎస్‌టి పిఒఎ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వై. రాజు, కెవిపిఎస్ నాయకులు ఎం. ఈశ్వరరావు,శ్రీను,ఎర్రి బాబు,సంపత్ కుమార్, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ సంయుక్త కార్యదర్శి బి.గౌతం బాబు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ఐటిలో హ్యాక్ విత్ వైజాగ్

ప్రోత్సాహకాలతో ప్రతిభ చూపిన విద్యార్థులు

ప్రజాశక్తి- ఆనందపురం: మండలంలోని శొంఠ్యాం నడిపల్లి సత్యనారాయణ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో యాక్టివేట్ వైజాగ్ 2.0కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గురు, శుక్రవారాల్లో నిర్వహించిన కార్యక్రమంలో 366 మంది విద్యార్థులు పాల్గొనగా 98 టీములుగాను, బయట కళాశాల నుండి 110 మంది విద్యార్థులను28 టీములుగా విభజించి, సైబర్ సెక్యూరిటీ, ఎన్ఎల్‌పి అప్లికేషన్స్, రోబోటిక్ ఆటోమేషన్, స్మార్ట్ డివైసెస్ పునరుత్పాదక శక్తి వ్యవస్థలు, స్మార్ట్ రవాణా వ్యవస్థలు, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ , ఫోర్‌కాస్టింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్ , ఆటోమేషన్ కంప్యూటర్ విజన్, ఇమేజ్ ప్రాసెసింగ్ ఓపెన్ ఇన్నోవేషన్ తదితర అంశాలలో ప్రజెంటేషన్, సమస్యలు పరిష్కార పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు, తృతీయ బహుమతి రూ.ఐదువేలతోపాటు పలువురికి కన్సోలేషన్ బహుమతులుగా రూ.15వేలు నగదు ప్రోత్సాహకాలను అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంభు ప్రసాద్ తెలిపారుకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సత్యనారాయణ రాజు, ప్రసాద్ రాజు ప్రిన్సిపాల్ డాక్టర్ శంభు ప్రసాద్ పాల్గొన్నారు.

17న పర్యావరణహిత రాఖీల తయారీపై అవగాహన

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా

ప్రజాశక్తి - ఆరిలోవ : పర్యావరణ హిత రాఖీలు తయారు చేయడానికి ఈ నెల 17న ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలకు రావాలని జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం జూ పార్కులో వృక్షాబంధన్ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎకో ఫ్రెండ్లీ రాఖీ తయారు చేయదలచిన వారు ఈ నెల 17న జూ పార్కుకు రావాలని కోరారు. రాఖీ తయారీకి అవసరమైన మెటీరియల్ తెచ్చుకోవాలని సూచించారు. పత్తితో తయారు చేసిన నూలు దారం, చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఔషధ మొక్కలు, విత్తనాలుకాగితం, అట్ట, పత్తి, నార, అరటి తదితర వస్తువులతో పర్యావరణ హితమైన రాఖీల తయారీపై వివరిస్తామన్నారు. ఈ నెల 18న జూ పార్కులో జరగబోవు వృక్షా బంధన్ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సమస్యలపై వినతి

జెడ్‌సికి వినతిపత్రం ఇస్తున్న వరప్రసాద్

ప్రజాశక్తి- మాధవధార : జివిఎంసి 50, 51 వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలపై ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, జోనల్ కమిషనర్ కృష్ణకు విన్నవించినట్లు టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి, 50 వార్డు తెలుగుదేశం అధ్యక్షుడు సనపల వరప్రసాద్, బత్తుల చక్రవర్తి, నరసింహస్వామి తెలిపారు. ఆయా వార్డుల్లో వీధిదీపాలు వెలగక చీకట్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,చీకటి ముసుగులో ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, ప్రధానంగా మురళీ నగర్ స్ట్రీటింగ్ పార్క్, మాధవధార కొండ వాలు ప్రాంతాల్లో అంధకారంతో పాదచారులు అవస్థలు పడుతున్నారని విన్నవించారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని జెడ్‌సిని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

బని వర్మను కలిసిన ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నాయకులు

ప్రజాశక్తి -గాజువాక : విశాఖపట్నం యూనిట్‌లోని కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇండస్ట్రియల్ సెక్టార్ పవర్, కార్పొరేట్ డైరెక్టర్ బనివర్మ భరోసానిచ్చారు. శుక్రవారం స్థానిక భెల్ యూనిట్‌కు విచ్చేసిన ఆమెకు సిఐటియు, ఐఎన్‌టియుసి నేతృత్వంలోని ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిని, పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీతన్న నాయుడు, కె విజయ్‌కుమార్, వి ఆనందరావు, జి చిన్నబాబు, పి ఆనంద్‌కుమార్, ఆర్ జనార్ధనరావు, మురళీ, ఈశ్వరరావు,చిట్టిబాబు పాల్గొన్నారు.

మొక్కల నాటివేత

తల్లిదండ్రులకు మొక్కలు అందజేస్తున్న కార్పొరేటర్ లక్ష్మి

ప్రజాశక్తి -భీమునిపట్నం : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జివిఎంసి రెండో వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాల హెచ్ఎం జయంతి రాధాకుమారి ఆధ్వర్యంలో పలువురు తల్లిదండ్రులకు వివిధ రకాల మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి- సీతమ్మధార : బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఏపి రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సూచించారు. మూడు నెలల విరామం తర్వాత ఈ నెలలో ఎక్కువగా వివాహ శుభముహూర్తాలు ఉన్నందున పెళ్లిళ్ల పెద్దసంఖ్యలో జరిగే అవకాశం ఉన్నందున బాల్యవివాహాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఐసిడిఎస్, పోలీసు, దేవాదాయ, ధర్మాదాయశాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, సచివాలయాల సిబ్బంది, ఇతర శాఖల అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీచేశామన్నారు. ప్రస్తుత సీజన్‌లో ప్రముఖ దేవాలయాలు, కళ్యాణ మండపాల్లో పెళ్లిళ్ల జరగనున్నందున వధువు, వరుని వివాహ వయస్సులు నిర్ధారించుకున్నాకే పెళ్లిళ్లకు అనుమతులివ్వాలని సూచించారు. వయస్సు నిర్ధారణకు ఆధార్, విద్యార్హతలు, ఇతర అధికారిక ధ్రువీకరణలుండేలా అనుమతించాలని, నకిలీలపై దృష్టి పెట్టాలన్నారు.దీనికి సంబంధించి ఏమైనా ఫిర్యాదులుంటే apscpcr2018@gmail.com మెయిల్‌కు సమాచారమందిస్తే జిల్లా అధికారులను అప్రమత్తం చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

సభ్య రైతులు సమాచారమివ్వాలి

ప్రజాశక్తి-ఆనందపురం: ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలలోని అన్ని విభాగాలను కంప్యూటీకరణ చేయడం ద్వారా సభ్య రైతులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందని పిఏసిఎస్ ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు తెలిపారు. తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుకు సభ్యరైతులంతా ఆధార్ కార్డు, ఫోను నెంబరు, భూమి రికార్డుల వివరాలతో 1బీ ఇవ్వాలని కోరారు. ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం, దిమిలి, పాడేరు సహకార సంఘాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రైతులకు మెరుగైన సేవలు అందించడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు

టిప్పర్‌ను ఢీకొన్న లారస్ ఫార్మా బస్సు

- ఒక కార్మికుడు మృతి
- మరో 12 మందికి తీవ్ర గాయాలు

లారస్ బస్సు ముందు భాగం నుజ్జు అయిన దృశ్యం

గాయపడిన కార్మికునితో మాట్లాడుతున్న సిఐటియు నేత రాము

ప్రజాశక్తి-రాంబిల్లి

మండలంలోని రాంబిల్లిరోడ్డులో జంగాలపాలెం ఎస్ఇజెడ్ కాలనీ వద్ద ఆగి ఉన్న టిప్పర్ లారీని ఎస్ఇజెడ్‌లోని లారస్ ఫార్మా కంపెనీకి చెందిన బస్సు శుక్రవారం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక కార్మికుడు మృతి చెందగా, మరో 12 కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. రాంబిల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.... లారస్ ఫార్మా కంపెనీకి బి షిఫ్ట్ డ్యూటీకి ఎస్.రాయవరం నుండి కార్మికులను తీసుకొస్తున్న లారస్ బస్సు శుక్రవారం ఎస్ఇజడ్ కాలనీ వద్ద ఆగి ఉన్న టిప్పర్ లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రయాణిస్తున్న కార్మికులు పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తుండగా, యలమంచిలి మండలం తురంగలపాలెం గ్రామానికి పెంటకోట రమణ అనే ఉద్యోగి మార్గమధ్యలో మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన మరో 12 మందిని అంబులెన్స్‌లో అనకాపల్లి, గాజువాక ఆసుపత్రులకు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాంబిల్లి ఎస్ఐ నర్సింగరావు తెలిపారు.

క్షతగాత్రులకు సిఐటియు పరామర్శ

అచ్యుతాపురం : ఆగి ఉన్న లారీని ఢీకొన్న లారస్ బస్సు ప్రమాద క్షతగాత్రులను శుక్రవారం మధ్యాహ్నం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము అచ్యుతాపురంలోని ఓ ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రమాద సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ బస్సు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన కార్మికులను పరిశ్రమ యాజమాన్యం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని, గాయలైన వారికి వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని కోరారు. ప్రమాదాలు నివారించడంలో ట్రావెల్ యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

లారస్ బస్సు ప్రమాదంపై విచారణ జరపాలి : సిపిఎం

అనకాపల్లి : లారస్ బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మృతి చెందిన రమణ కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించి వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తరుచూ ఇటువంటి ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నా ట్రావెల్స్ పట్టించుకోకపోవడమంటే ట్రావెల్స్ యాజమాన్యాల నిర్లక్ష్యం ఎలా వుందో అర్థమౌతుందన్నారు. పరిశ్రమల యాజమాన్యాలు కూడా కార్మికులకు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి :సిఐటియు

అనకాపల్లి, యలమంచిలి : లారస్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన పెంటకోట రమణ కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, యలమంచిలి నాయకులు సిహెచ్.శివాజీ వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించి, వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని కోరారు. ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లకు తగిన శిక్షణ ఇచ్చి పరిశ్రమ యాజమాన్యాలు కార్మికులకు భద్రత కల్పించాలని కోరారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తహశీల్దార్‌గా రమేష్‌బాబు బాధ్యతల స్వీకరణ

తహశీల్దారు రమేష్‌బాబు

ప్రజాశక్తి- కె.కోటపాడు : కె.కోటపాడు మండల తహశీల్దారుగా రమేష్‌బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దారుగా పని చేసిన రమేష్ బాబును సార్వత్రిక ఎన్నికల ముందు ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం శ్రీకాకుళం బదిలీ చేశారు. ఎన్నికలు ముగియడంతో జిల్లాలో అనేక మండలాల్లో కలెక్టర్ తిరిగి పాతవారినే నియమించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమైన ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేయాలని కోరారు.

ఆంగ్ల భాషా నైపుణ్యంపై గెస్ట్ లెక్చర్

ప్రజాశక్తి -అనకాపల్లి : స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రముఖ యూట్యూబర్ వేగి వెంకటరావు విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషకు ఉన్న ప్రాముఖ్యత, ఆవశ్యకతను తెలియపరిచారు. విద్య కూడా పూర్తిగా ఆంగ్లమయం అయిపోయిన ఈ రోజులలో ప్రతి ఒక్క విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఐ క్యూ ఏసి కో ఆర్డినేటర్ నిరంజన్ కుమార్, ఆంగ్ల విభాగం అధిపతి బొత్స సాగర్, అధ్యాపకులు డాక్టర్ మహేశ్వరరావు, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి

సిపిఎం మండల కార్యదర్శి శ్రీరామ్

ప్రజాశక్తి -అనకాపల్లి

పట్టణంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాలని సిపిఎం మండల కార్యదర్శి గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ సమావేశం బొప్పే ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అనకాపల్లి పట్టణం నడిబొడ్డులో గల ఎన్టీఆర్ హస్పటల్ ఎదురుగా నూతనంగా కడుతున్న హాస్పటల్ సమీపంలో గల జీవీఎంసీ స్థలం సర్వేనెంబరు 101లో 5 ఎకరాల 57 సెంట్లు హాస్పిటల్ అవసరాల నిమిత్తం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ స్థలాన్ని కొంత మంది కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, దీన్ని రెవెన్యూ, మున్సిపల్, ఎన్టీఆర్ హాస్పిటల్ అధికారులు స్పందించి వెంటనే నివారించాలని, ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అడ్డూ అదుపు లేకుండా అనకాపల్లి పట్టణంలో భూములు కబ్జా చేయడానికి కొంతమంది రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఒకపక్క ఫూల్ బాగ్‌లో సుమారు 30 ఎకరాలు దేవాలయాల భూములు కబ్జాలు చేయడం మరువక ముందే మరొకసారి ఆదే సమీపంలో గల హాస్పిటల్ భూములను కబ్జా చెయ్యాలని ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రెవెన్యూ అధికారులు లంచాలు తీసుకుని తప్పుడు రికార్డు నమోదు చేస్తున్నారని దీన్ని అసరా చేసుకొని ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అధికారం అండదండలతో ప్రభుత్వ అధికారులును బెదిరించి వారి నుండి ఎటువంటి ఫిర్యాదు లేకుండా చేసే చర్యలను సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజల అవసరం నిమిత్తం ఉపయోగించే వరకు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఆర్. శంకరరావు, మండల కమిటీ సభ్యులు కాళ్ల తేలయ్య బాబు, పెంటకోట శ్రీనివాసరావు, బి. నూక అప్పారావు, జి.సుబాషిణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి శ్రీరామ్

సరుగుడు తోటలో బెండ తోట సాగు చేస్తున్న దృశ్యం

సరుగుడులో అంతర పంటలు

ప్రజాశక్తి- కశింకోట : కశింకోట మండలం తీడ, చరకము, కన్నూరుపాలెం, సుందరయ్యపేట, జి.భీమవరం గ్రామాల్లో సరుగుడు తోటలో అంత పంటగా వంగతోట, బెంట తోటలు చిన్న రైతులు సాగు చేస్తున్నారు. కొన్ని గ్రామల్లో సరుగుడు మొక్కలు వుడిచి వదలి వేస్తూ ఉంటారు. కొంతమంది రైతులు సంవత్సరం సరుగుడు మొక్కలు వరకు అంతర పంటలు పండిస్తున్నారు. దీని ద్వారా మొక్క బలం చేకూరుతుందని రైతులు అంటున్నారు. ఏమైన తక్కవ భూమి రైతులు ఇలా అంతర పంటల ద్వారా ఆదాయం పొందుతున్నారు.

గర్భిణులకు వైద్య సేవలు

ప్రజాశక్తి- దేవరాపల్లి : ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ యోజన పథకంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం 35 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందించామని వైద్యాధికారి ఈ పూజ మేఘన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన గర్భిణి స్త్రీలలో 15 మంది ఐరిస్ కేసులు 2 రక్తహీనత ఉన్నవారుగా ఇద్దరు గర్భిణీ స్త్రీలను స్కానింగ్ నిమిత్తం కోటపాడు పంపించడానికి ఎంపిక చేసినట్లు తెలిపారు కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మేఘన

మలేరియా వర్కర్లను విధుల్లోకి తీసుకోవాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకరరావు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

జీవీఎంసీ ఏడవ జోన్ పరిధిలో మలేరియా విభాగంలో పనిచేస్తున్న కార్మికులు నలుగురిని వెంటనే తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరావు డిమాండ్ చేశారు. జీవీఎంసీ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అనకాపల్లి జోన్ కమిటీ ఆధ్వర్యాన జీవీఎంసీ జోనల్ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో శంకర్రావు మాట్లాడుతూ మలేరియా విభాగంలో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న స్ప్రేయింగ్ కార్మికులు నలుగురు వాళ్ళ గ్రామంలో వ్యక్తిగత గొడవల్లో పోలీస్ కేసు ఉన్నదని చెప్పి రెండు నెలలుగా విధులు నుండి నిలిపి వేయడం బాధాకరమన్నారు. ఈ ఖాళీలను మలేరియా ఇన్స్పెక్టర్ కోదండరాం అమ్ముకోవాలని ప్రయత్నం చేస్తున్నారని, ఇది సరైన చర్య కాదని స్పష్టం చేశారు. ఇటీవల హైకోర్టు పోలీసు కేసు ఉన్న ఉద్యోగిని విధుల్లో కొనసాగించాలని తీర్పు ఇచ్చిందని, అటువంటి తీర్పులను కూడా పట్టించుకోకుండా చిరు ఉద్యోగులను విధుల్లో నుంచి నిలుపుదల చేయడం దారుణమన్నారు. ఇప్పటివరకు పనిచేస్తున్న నలుగురు కార్మికుల్ని విధుల్లో తీసుకోవాలని జీవీఎంసీ సీ.ఎం.ఓని కోరామన్నారు. విధుల్లో తీసుకోవద్దని కమిషనర్ కార్యాలయం నుండి ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వలేదని కోదండరాం చెప్పారని, దీనిపై ఆయన రాజకీయం చేస్తున్నారని కావున తక్షణమే కార్మికులందరినీ విధుల్లో తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని ఎడల జీవీఎంసీలు అన్ని విభాగాల కార్మికులతో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కార్యదర్శి ఎన్.అజయ్, బొమ్మాల రాము,సంతోష్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈ ఏడాది సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకట లక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లాలో జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్, ఏపీ మోడల్ స్కూల్, ఏపీఆర్ఎస్ పాఠశాలల్లో మండల పరిషత్ పరిధిలో పనిచేస్తున్న వారు సంబంధిత ఆధారాలతో మండల విద్యాశాఖ అధికారి, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వారు ఎలమంచిలి ఉపవిద్య శాఖ అధికారికి ఈనెల 20లోగా దరఖాస్తులు అందజేయాలని కోరారు.

అనుమతుల్లేకుండా నిర్మిస్తున్న వాణిజ్య భవనం ఇదే..

అనుమతుల్లేకుండా వాణిజ్య భవన నిర్మాణం

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని బాట జంగాలపాలెం రెవెన్యూ పరిధి సర్వే నెంబరు 200/1లో 16వ నెంబరు జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న జురాయితీ భూమిలో ఇటు పంచాయతీ నుంచి గాని, అటు ఆర్ అండ్ బి నుంచి గాని అనుమతులు లేకుండా, ల్యాండ్ కన్వర్షన్ కాకుండా అక్రమంగా భారీ వాణిజ్య భవన నిర్మాణాన్ని ఆ భూమి యజమాని చేపట్టారు. దీనిపై స్థానిక డిప్యూటీ తాసిల్దారు ఇంటి వెంకట అప్పారావును వివరణ కోరగా జాతీయ రహదారి 16లో ఆనుకొని ఉన్న బాటజంగాలపాలెం రెవెన్యూ పరిధిలోని 200/1 వాణిజ్య భవన నిర్మాణం చేయడం వాస్తవమేనని దానికి ఆర్ అండ్ బి నుంచి ఎటువంటి అనుమతులు లేకపోవడం వలన ల్యాండ్ కన్వర్షన్ చేయడం జరగలేదని తెలిపారు. అయితే అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టడం నిబంధనలకు విరుద్ధమైనదని స్పష్టం చేశారు. ల్యాండ్ కన్వర్షన్ చేయాలని జూలై నెల చివరి వారంలో ఫైల్ తమ కార్యాలయానికి వచ్చిందని, దీనిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

పంట నమోదు చేస్తున్న వ్యవసాయ అధికారులు

పంట నమోదు ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఖరీఫ్- 2024 సంవత్సరం సంబంధించిన పంట నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారిణి ఎల్‌వై కాంతమ్మ తెలిపారు. క్షేత్రస్థాయిలో పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయశాఖ - గ్రామ సహాయకులు, రెవిన్యూ శాఖ అధికారులు - గ్రామ రెవెన్యూ అధికారులుకు పంట నమోదు మీద శిక్షణ ఇచ్చి, రెండు శాఖల సమన్వయంతో పంటల వారిగా పంట నమోదు కార్యక్రమం క్షేత్రస్థాయిలో ప్రారంభించడం జరిగిందన్నారు. భూమి కలిగి ఉన్న ప్రతి రైతు ఏఏ సర్వే నెంబర్ లో ఏఏ పంటలు సాగు చేస్తున్నారో ఆ పంటలను మీ గ్రామ రైతు సేవా కేంద్రంలో పంట నమోదు చేసుకోవాలని సూచించారు.

ఘనంగా క్విట్ ఇండియా దినోత్సవం

ప్రజాశక్తి- అనకాపల్లి : స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు ఆధ్వర్యంలో క్విట్ ఇండియా దినోత్సవ వేడుకలను అనకాపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ విగ్రమానికి పూర్వపు అనకాపల్లి న్యాయవాదుల సంఘం పూర్వపు అధ్యక్షులు శేఖర్ మంత్రుల సాయి వెంకట లక్ష్మణ్, అడపా సుధాకర్ పూలమాలలతో అలంకరించారు. సిద్ధార్థ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు బల్లా నాగభూషణం క్విట్ ఇండియా ఉద్యమ నేపథ్యం వివరించారు. గాంధీజీ ఆశయాలు వర్ధిల్లాలి - గ్రామ స్వరాజ్యం వర్ధిల్లాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బాపూజీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల శివశంకర్, డివిఎన్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

హైడ్రో పవర్ ప్లాంట్ సర్వేపై గిరిజనుల నిరసన

వెనుదిరిగిన ఫారెస్టు అధికారులు, అదానీ కంపెనీ ఏజెంట్లు

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండలంలోని నగరంపాలెం సరియా ప్రాంతంలోని శుక్రవారం ఫారెస్టు డీఎఫ్ఓ, ఎజెంట్లు హైడ్రోపవర్ ప్లాంటు నిర్మాణం కోసం సర్వేకు వెళ్తున్నారని ముందస్తు సమాచారంతో గిరిజనులు నగరంపాలెం ప్రాంతంలో నిరసనకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న పారెస్టు అధికారులు, అదాని కంపెనీ ఎజెంట్లు దేవరాపల్లి రేంజర్ కార్యాలయంలో నుండి వెనుతిరిగి వెళ్ళిపోయారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి బిటి దోర మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోను ఈప్రాంతంలో హైడ్రోపవర్ ప్లాంటు నిర్మాణం కోరకు అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేశారు. అదాని కంపెనీ ఎజెంట్లు, ఫారెస్టు అధికారులు సర్వే నిర్వహించడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అదాని కంపెనీ ఎజెంట్లు ఈప్రాంతంలో రహస్య సర్వే చేయడాన్ని గిరిజనులు అడ్డుకోని పంపించేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రాజెక్టు అనుమతి కోరకు ఫారెస్టు ఉన్నతాధికారులు ఆనుమతి తీసుకొని సర్వేలు చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, దానిని గిరిజనులు ఎప్పటికప్పుడు ప్రతిఘటిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి అవంచనీయ సంఘటనులు జరిగినా దానికి అటవీశాఖ అధికారులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కె రాముడు. రామకృష్ణ, రవికుమార్, అధిక సంఖ్యలో మహిళలు గిరిజనులు, చిన్నారులు పాల్గొన్నారు.

నగరంపాలెంలో నిరసన తెలుపుతున్న గిరిజనులు

టిడిపి, జనసేన పార్టీల్లో చేరికలు

లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన కర్రి శివ

ప్రజాశక్తి - యలమంచిలి

యలమంచిలి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుల్లో ఒకరైన రియల్ వ్యాపారి కర్రి శివ శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక టిడిపి ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వెంట రాగా నారా లోకేశ్ సమక్షంలో తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. పార్టీలోను, నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే రమణమూర్తి రాజుకు ముఖ్య అనుచరుడిగా గత ఐదేళ్లుగా పనిచేసి, మున్సిపల్ ఎన్నికల్లో యలమంచిలి చైర్‌పర్సన్ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తల్లిని రమాకుమారి అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా నిలిపిన ఘనత కర్రి శివకు ఉంది. మారిన రాజకీయ పరిస్థితుల్లో వైసిపి నుండి తెలుగుదేశం, జనసేనలోకి వలసలు పెరిగాయి. ఈ చేరిక స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ముందు జరుగుతుండడం వైసీపీ వర్గాలను అందోళను గురిచేస్తోంది.

జనసేనలో చేరిన వైస్ ఎంపిపిలు

యలమంచిలి : వైసిపికి బలమైన నాయకత్వానికి విధేయులైన యలమంచిలి వైస్ ఎంపిపిలు ఇద్దరూ ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలో చేరారు. సీనియర్ రాజకీయ నాయకుడు పురుషోత్తపురం, వైస్ ఎంపిపి రాజాన సూర్యచంద్ర శేషగిరిరావు (శేషు), జంపపాలెం మాజీ ఎంపిటిసి గణేశ్ సతీమణి, ప్రస్తుత వైస్ ఎంపిపి శిలపరశెట్టి ఉమ ఇద్దరూ జనసేన పార్టీ కండువాలు కప్పుకున్నారు. వీరిద్దరూ కేంద్ర కార్యాలయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారని స్థానిక పట్టణ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని కొత్తలి ఎంపిటిసి బర్రె శివలక్ష్మి, పురుషోత్తపురం సర్పంచ్ రాజాన సునీత జనసేన పార్టీలో చేరినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దీని ప్రభావం ఈ నెల 30న జరిగే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై పడుతుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

విజయ్‌కుమార్ సమక్షంలో జనసేనలో చేరిన వైస్ ఎంపిపిలు

కొండెంపూడిలో షెడ్ల తొలగింపు

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

షెడ్లు తొలగించి హెచ్చరిక బోర్డు వేసిన దృశ్యం

ప్రజాశక్తి బుచ్చయ్యపేట

మండలంలోని కొండెంపూడి సర్వేనెంబర్ 5లో కొంతకాలంగా వివాదంలో ఉన్న భూముల్లో నిర్మించిన షెడ్లను మండల రెవెన్యూ అధికారులు, పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం తొలగించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కొండెంపూడి సర్వేనెంబర్ 5లో భూముల్లో గ్రామానికి చెందిన గొల్లవెల్లి ఈశ్వరరావు, లంకా ప్రసాదు తదితరులు షెడ్ల నిర్మాణం చేసుకున్నారు. మరి కొంతమంది భూములను సాగు చేసుకుంటున్నారు. సదరు భూములు ప్రభుత్వ భూములుగా కొద్ది రోజుల క్రితం రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. సదరు భూముల్లో ఉన్న నిర్మాణాలను తొలగించాలని రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు అందించినట్లు సమాచారం. శుక్రవారం ఉదయం కొత్తకోట సిఐ అప్పలనాయుడు, బుచ్చయ్యపేట ఎస్ఐ డి.ఈశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు రెవెన్యూ అధికారులు సదరు భూముల్లో గల షెడ్లను తొలగించారు. దీంతో షెడ్ల యజమానులు రైతులు పోలీసులు రెవెన్యూ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. పనులు అడ్డుకుంటున్న రైతులను తొలగించి షెడ్‌లను తొలగించారు. సదరు భూముల్లో ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డులను రెవెన్యూ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

భూ వివాదంలో కొట్లాట

పలువురికి గాయాలు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని ఎల్.సింగవరం రెవెన్యూ పరిధిలోని భూ వివాదం నేపథ్యంలో శుక్రవారం కొట్లాట జరిగింది. దీంతో పలువురికి గాయాలయ్యాయి. ఎల్ సింగవరం రెవెన్యూలోని భూములను కొండెంపూడి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆక్రమణ చేసుకుని సాగు చేస్తున్నారు. దీంతో ఎల్.సింగవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు వేపాడ మధు, బాలకృష్ణ, పలువురు రైతులు పలువురు శుక్రవారం కొండంపూడి రైతులు సాగులో ఉన్న భూములు వద్దకు వెళ్లి ఆక్రమణ తొలగించడానికి ప్రయత్నం చేశారు. దీంతో ఇరు గ్రూపుల మధ్య కొట్లాట చోటుచేసుకుంది. ఈ కొట్లాటలో ఎల్.సింగవరంకు చెందిన టిడిపి నేత వేపాడ మధుకు తీవ్రంగా గాయాలయ్యాయి పలువురికి స్వల్పంగా గాయాలయ్యాయి. ఈ మేరకు వేపాడ మధును అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన వారిపై బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

భూముల ఆక్రమించుకోవడంతో, ఆక్రమణలు తొలగించాలని కోరిన టిడిపి నాయకులపై వైసిపి నాయకులు దాడి చేయడం దారుణమని, దీనిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు సత్యనారాయణ, గోకువాడ కోటేశ్వరరావు మాజీ సర్పంచ్ తమరాన దాసు తదితరులు డిమాండ్ చేశారు.

ఇన్‌ఛార్జి ఎంఇఒ-1గా బొంజుబాబు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండల ఇంచార్జ్ ఎంఈఓ-1గా కె.బొంజుబాబు శుక్రవారం భాద్యతలు చేపట్టారు. ప్రస్తుతం చీడికాడ ఎంఈఓ -1 గా విధులు నిర్వహిస్తున్న ఆయనకు అదనపు భాద్యతల అప్పగించారు. ఇక్కడి ఎమ్ఈఓ జయలక్ష్మి గత నెలలో పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా నూతన భాద్యతలు చేపట్టిన కె.బొంజుబాబును మండల పిఆర్టియు, ఏపీటిఎఫ్ సంఘం నేతలు, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, సిఆర్పి లు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్ఈఓ-2 బి.కాశీ విశ్వేశ్వరరావు, ఏపిటిఎఫ్, పిఆర్‌టియు నాయకులు ఎస్.దుర్గా ప్రసాద్, బి.శేషగిరిరావు, అర్జున దేముడు, బి.శేషు కుమార్, సిహెచ్.మధుకృష్ణ అయ్యన్న, కె.శ్రీనివాసరావు, జి రమణారావు, డి.నారాయణరావు, ధనరాజ్, ఆర్ ప్రసాదరావు, హరికృష్ణ, విజయ్ కుమార్, రాంబాబు, పి.సత్తిబాబు పాల్గొన్నారు.

గంగాలమ్మ తల్లి ఆలయ ముఖద్వారం ప్రారంభం

ప్రజాశక్తి- మునగపాక : మండలంలోని మూలపేట గ్రామంలో గంగాలమ్మ తల్లి ఆలయ ముఖ ద్వారాన్ని అనకాపల్లి జిల్లా వైకాపా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం నిర్మాణం లో ఉన్న గంగాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ. 50వేలు తన సొంత నిధులను ప్రసాదు నిర్వాహకులకు అందజేశారు. మూలపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు మొల్లేటి గణేష్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు మొల్లేటి పరమేశ్వరరావు, మాణిక్యం దంపతులు ఈ ఆలయం ముఖ ద్వారాన్ని నిర్మించారు.

ఆలయ ముఖ ద్వారం ప్రారంభిస్తున్న ప్రసాద్ తదితరులు

తాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని చందనాడ పంచాయతీ తమ్మయ్యపేట లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు కోరారు. శుక్రవారం నక్కపల్లి లో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొనడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేసారు.ఈ మేరకు వెంకటేష్ హెూంమంత్రి అనిత తో ఫోన్లో మాట్లాడి సమస్యను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని హెూమ్ మంత్రి అనిత అధికారులకు ఆదేశించారని తెలిపారు. అదేవిధంగా తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి 35 లక్షల రూపాయల నిధులతో బోర్ , పైపులైను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తానని హెూం మంత్రి అనిత హామీ ఇచ్చినట్లు వెంకటేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, సూరకాసులు పెద్దకాపు, రోకళ్ళ గోవింద్, పుణ్యమంతుల బాబ్జి, రోకళ్ళ నాగమణి, మరసాల వెంకయ్య నాయుడు, కొప్పిశెట్టి సుబ్బయ్య, మహిళలు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్

ఇ-క్రాప్ నమోదుపై శిక్షణ

ప్రజాశక్తి-నక్కపల్లి:పారదర్శకంగా ఇ- క్రాప్ నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ సూచించారు. మండలంలోని ఉద్దండపురంలో ఆర్ బి కే కేంద్రంలో శుక్రవారం రైతు సేవా సిబ్బందికి ఇ - క్రాప్ నమోదు పై శిక్షణ ఇచ్చారు. ఇ - క్రాప్ లో నమోదైన వివరాల ఆధారంగానే రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలు, ఇతర ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం, పీఎం కిషాన్, పంట రుణాలు, పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్, సబ్సిడీ పై విత్తనాలు, ఎరువులు వంటివి రైతులకు అందాలంటే ఇ - క్రాప్ నమోదు తప్పనిసరి అని అన్నారు.ప్రతి రైతు పండించిన పంటకు ఇ - క్రాప్ నమోదు చేయాలని సూచించారు.

పూజలు చేస్తున్న భక్తులు

ఉపమాకకు పోటెత్తిన భక్తులు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఉపమాక దుర్గాదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మహేష్ భక్తుల గోత్ర నామాలతో పూజలు చేసి ,భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

పారిశుధ్యంపై అవగాహన ర్యాలీలు

ప్రజాశక్తి-గొలుగొండ:ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల ముగింపు సందర్భంగా శుక్రవారం మండలంలోని కృష్ణదేవిపేటలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కిరణ్మయి మాట్లాడుతూ, గ్రామంలో డ్రైనేజీల్లో పూడికతీత, మంచినీటి ట్యాంకుల వద్ద తుప్పలు తొలగించామని తెలిపారు. గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ అప్పలనాయుడు, మహిళా పోలీస్ మాధవి నీలిమ, ఎంఎల్ హెచ్ పి అనూష, పాఠశాల చైర్మన్ అనిశెట్టి గోపి పాల్గొన్నారు.

మండలంలోని జోగంపేట గ్రామ పంచాయతీలో పారిశుధ్యం, సీజనల్ వ్యాధులపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి జి.రమణి, పంచాయతీ సెక్రటరీ రఘురాం, సిహెచ్ఓ సాయిమణి, మండల కోఆర్డినేటర్ పి మాధవ, జడ్పీ హైస్కూల్ టీచర్ కె.సత్యనారాయణ, అంగన్వాడి కార్యకర్తలు నాగలక్ష్మి, దేవిలు పాల్గొన్నారు. అదే విధంగా ఏఎల్‌పురం, నాగాపురం గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ర్యాలీ చేపడుతున్న వైద్య సిబ్బంది

కలుపు నివారణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:వరి సాగులో కలుపు నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ రైతులకు సూచించారు. మండలంలోని ఉద్దండపురం లో శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వరి పంటలను పరిశీలించారు. కలుపు నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. విత్తిన ఒకటి రెండు రోజులకు కలుపు నివారణకు పెండి మిథాలిన్ మందును 1.0 లీటరు మందును ఎకరానికి 200 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. 15 నుంచి 20 రోజుల మధ్యలో ఉడు పైన పొలాల్లో బిస్ పెయిర్ బ్లాక్ సోడియం (నామిని గోల్డ్) అను కలుపుమందును 100 మిల్లీలీటర్లు 20 రోజులకు వాడితే వెడల్పు గడ్డి జాతికి సంబంధించిన కలుపును అరికట్టవచ్చునని సూచించారు. వరి నాట్లు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ పర్యటనలో ఏఈఓ సత్యనారాయణ, పలు గ్రామాలకు చెందిన రైతు సేవా కేంద్ర సహాయకులు పాల్గొన్నారు.

తహశీల్దార్లు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లి మండల తహసీల్దార్‌గా ఎస్‌వి అంబేద్కర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల ముందు బదిలీల్లో భాగంగా ఆయన ఇక్కడ పనిచేస్తూ శ్రీకాకుళం బదిలీపై వెళ్లారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శ్రీకాకుళం నుంచి బదిలీపై వచ్చిన తహసీల్దార్ శ్రీకాంత్ ఎన్నికల అనంతరం బదిలీలో భాగంగా ఆయన రిలీవ్ అయ్యారు.ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తహసీల్దార్ ల బదిలీలకు బ్రేక్ పడటంతో సార్వత్రిక ఎన్నికల ముందు పనిచేసిన అంబేద్కర్ తిరిగి తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు డిటి సత్యనారాయణ , సిఎస్‌డి టి చైన్లు ,రెవెన్యూ సిబ్బంది, విఆర్ఓలు అంబేద్కర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం తహశీల్దార్ గా బి.రవికుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయం సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్ సిబ్బందిని పరిచయం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యల పరిష్కారంలో సిబ్బంది చిత్తశుద్ధితో సమన్వయంగా పని చేయాలని సూచించారు.

కోటవురట్ల:. కోటవురట్ల తహసిల్దార్ గా శుక్రవారం కె.జానకమ్మ బాధ్యతలు చేపట్టారు ఈమె ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లా మాల్యాపుట్ మండలానికి బదిలీపై వెళ్లి తిరిగి ఇదే మండలంలో విధుల్లో హాజరయ్యారు, ఆమె విధులకు హాజరు కావడం పట్ల సిబ్బంది మరియు రెవెన్యూ అధికారులు విలేజ్ సర్వేయర్లు ఆనందం వ్యక్తం చేశారు, అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులతో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు, ప్రధానంగా ఈ క్రాఫ్ నమోదు పట్ల ప్రత్యేక దష్టి సారించాలని అర్హులందరినీ గుర్తించి నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.

కోటవురట్లలో తహశీల్దార్‌ను అభినందిస్తున్న సిబ్బంది

ర్యాలీ చేపడుతున్న ఉపాధ్యాయులు

సీజనల్ వ్యాధులపై ర్యాలీ

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని పెదబోదుగల్లంలో శుక్రవారం ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది విద్యార్థులతో కలిసి సీజనల్ వ్యాధుల నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, సచివాలయ సిబ్బంది బ్యూలారాణి, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి అతిసార వ్యాధులు ప్రస్తుతం ఎక్కువగా వ్యాపిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, వారానికి ఒకరోజు డ్రై డే పాటించాలని సూచించారు. పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.ఫల్గుణరావు, కుమారి, చిన్నారావు, శ్రీదేవి, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన లీగల్ సెల్ సభ్యులు, కమిషనర్

పింఛన్లపై సమావేశం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మున్సిపల్ కార్యాలయంలో మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం సామాజిక వితంతు పెన్షన్లపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సామాజిక వితంతు పెన్షన్లు ఏ విధంగా పంపిణీ జరుగుతుంది, లబ్ధిదారులు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా.. కొత్త పెన్షన్లు వంటి విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, మండల లీగల్ సెల్ సభ్యులు కె.శివ నారాయణరాజు, న్యాయశాఖ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జోగంపేటలో వీధి దీపాల ఏర్పాటు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని జోగంపేట గ్రామ పంచాయతీలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ పనులను సర్పంచ్ జువ్వల లక్ష్మీ పర్యవేక్షించారు. మరమ్మతులకు గురైన వీధి దీపాల స్థానంలో కొత్తవి అమర్చుతున్నామన్నారు. అవసరమైన చోట కూడా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వీధిదీపాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి 'మార్గదర్శిని'

ప్రజాశక్తి-పాడేరు: ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థుల కెరీర్ మెరుగు పరచడానికి, కెరీర్ అభివృద్ధికి "మార్గదర్శిని" పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. శుక్రవారం పాడేరు మండలం కందమామిడిలో గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలలో పాల్గొన్న పాల్గొన్న కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఏమి కావాలని కోరుకుంటున్నారో అది సాధించడానికి తగు మంచి నిర్ణయం తీసుకొని దానిని సాధించాలని సూచించారు. వారిలో ఉన్న ఆశక్తి, పోజిటివ్, నెగటివ్ కోణాలు, లోపాలు వంటి అంశాలను తెలియజేశారు.కెరీర్ మెరుగుకు, అభివృద్ధికి సచ్చందంగా పని చేయడానికి ఆశక్తి గల ఇద్దరు ముగ్గురు మెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు.ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ, పోటీ తత్వమే గెలిపిస్తుందని తెలిపారు. గెలవాలన్న కోరిక దృఢంగా ఉండాలని వివరించారు. ఈ మార్గదర్శిని ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రజాశక్తి -హుకుంపేట:స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహాల అనర్థాలపై శుక్రవారం ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ బాలమణి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టేందుకు సచివాలయం మహిళా పోలీసులు, అంగన్వాడిలు బాధ్యత వహించాలన్నారు.

ఆదివాసీలు ఉన్నత స్థాయికి చేరాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆదివాసీ బిడ్డలు ఉన్నత స్థాయికి చేరాలని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలనూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు లక్ష్యాలు నిర్ణయించుకొని సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చదువు ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి చేరగలమని అన్నారు. పూర్వీకులను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. యువత వల్లనే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. ధైర్య సాహసాలుగల ప్రతి విద్యార్థీ క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. అల్లూరి పోరాట విశేషాలను తెలియజేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, గిరిజన విద్యార్థులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న కలెక్టర్

ఎయులో ఆదివాసీ సంబరాలు

ఎంవిపి.కాలనీ : మూమెంట్ 21 ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజ్ పాలిటిక్స్ గ్యాలరీలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సంబరాలను శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.విజయరామరాజు హాజరయ్యారు. ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ సాల్మన్ బెన్నీ, స్టీల్‌ప్లాంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ మాటూరు శ్రీనివాసరావు, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డాక్టర్ పి.ప్రేమానందం, మాజీ ప్రొఫెసర్ పద్దయ్యతో పాటు ఎయు అధ్యాపకులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

తోపుడు బండ్ల యజమానులకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మద్దిలపాలెం ఆర్‌టిసి డిపో హైవేపై ఉన్న 30 మంది తోపుడు బండ్ల యజమానులకు ఉపాధి రక్షణ కల్పించాలని మద్దిలపాలెం జోన్ తోపుడు బండ్ల సంఘం గౌరవ అధ్యక్షులు పి.వెంకట్రావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం మద్దిలపాలెం బస్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోపుడుబండ్లను తొలగించడానికి ఆర్‌టిసి యాజమాన్యం సిద్ధపడిందని తెలిపారు. ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని కోరారు. లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మద్దిలపాలెం జోన్ నాయకులు కె.కుమారి, అనపర్తి అప్పారావు, తోపుడు బండ్ల సంఘం నాయకులు కోలా శ్రీను, గణేష్, చిన్న, సాయి పాల్గొన్నారు.

విశాఖ పోర్టులో నేపాల్ బృందం పర్యటన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ: విశాఖపట్నం పోర్టు అథారిటీని 10 మంది సభ్యులతో కూడిన నేపాల్ బృందం శుక్రవారం సందర్శించింది. పోర్టు ట్రాఫిక్ మేనేజర్ యాజీ రామశేఖర్ ఆ బందానికి స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో పోర్టులో ఉన్న మౌలిక వసతులకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇరు దేశాల మధ్య పరస్పర వ్యాపార ప్రయోజనాలను పెంపొందించడం కోసం ఉన్న సాంకేతిక వాణిజ్యపరమైన అంశాలను పరిశీలించడమే ప్రధాన ఉద్దేశ్యంగా నేపాల్ బృందం పర్యటన సాగిందని పోర్ట్ కార్యదర్శి టి.వేణుగోపాల్ తెలిపారు. ఈ సమావేశంలో పోర్టు విభాగాధిపతులు పాల్గొన్నారు.

నేపాల్ బృందంతో పోర్టు సభ్యులు

హోరెత్తిన 'క్విట్ కార్పొరేట్' నిరసనలు

-కేంద్ర బిజెపి ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై భగ్గుమన్న నాయకులు

నక్కపల్లిలో నిరసన చేపడుతున్న అప్పలరాజు, మహిళలు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 'క్విట్ లేబర్ కోడ్స్ -క్విట్ రైతు నల్ల చట్టాలు' పేరుతో శు క్రవారం జగదాంబ థియేటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్మికులకు, రైతులకు నష్టం చేకూర్చే విధానాలు ఎంత మాత్రమూ తగవన్నారు. నిరసనలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.నాయనబాబు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి జిఎస్‌జె.అచ్యుతరావు, సహాయ కార్యదర్శి ఎస్‌కె.రెహమాన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సంతోష్, సిఐటియు నాయకులు ఎం.సుబ్బారావు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.అచ్యుతరావు, ఐఎఫ్‌టియు నాయకులు దేవా, సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి, అక్కయ్యపాలెం జోన్ కార్యదర్శి జి.అప్పలరాజు, సీనియర్ నాయకులు పి.వెంకటరెడ్డి, ఉరుకూటి రాజు, టి.నూకరాజు పాల్గొన్నారు.

అనకాపల్లి:కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలపై కేంద్ర కార్మిక సంఘాలు, అఖిల భారత సంయుక్త కిసాన్ మోర్చ పిలుపులో భాగంగా శు క్రవారం "క్విట్ కార్పొరేట్- సేవ్ ఇండియా" నినాదంతో అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 9 భారతదేశ స్వతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వాడిని ఈ దేశం వదిలి వెళ్లిపోవాలని నాడు గాంధీ క్విట్ ఇండియా పిలుపునిచ్చారని, నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని, ఈ నేపథ్యంలో క్విట్ కార్పొరేట్ సేవ్ ఇండియా నినాదంతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్లో సంపన్నులకు రాయితీలు ఇచ్చి ప్రజలపై వేల కోట్ల రూపాయలు భారాల మోపారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకి విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు సబ్సిడీలు కోత పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర శిశు సంక్షేమ శాఖకి 300 కోట్లు తగ్గించడం సరికాదన్నారు. ఉపాధి హామీ జాబు కార్డులు 35 లక్షలు రద్దు చేశారని, నిధుల్లో కోత పెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్ కర్రి అప్పారావు, సిఐటియు, ఎఐటియుసి, రైతు సంఘం, రైతు కూలి సంఘం, స్వరాజ్య వేదిక నాయకులు ఆర్. శంకరరావు, ఆర్.దొరబాబు, ఎం అప్పలరాజు, కే.మోహన్, బాలు గాడి, సదాశివరావు, వైఎన్ భద్రం, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యనారాయణ. వివి.శ్రీనివాసరావు కె శంకర్రావు, కె.తేలయ్య బాబు, పెంటకోట శ్రీను, బొమ్మల రాము పాల్గొన్నారు.

నక్కపల్లి:క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో వ్యవసాయ రంగాన్ని, కారిడార్ నిర్వాసితుల ప్యాకేజీ సాధించుకుందామని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చ అఖిల భారత పిలుపులో భాగంగా క్విట్ కార్పొరేట్- సేవ్ ఇండియా నినాదంతో శుక్రవారం మండలంలోని పాటిమీద గ్రామంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక రైతులు, నిర్వాసితులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, క్విట్ ఇండియా ఉద్యమంలో యావత్ భారత ప్రజలు ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొన్నారన్నారు. . బడ్జెట్‌లో సంపన్నులకు రాయితీలు ఇచ్చి ప్రజలపై వేల కోట్ల భారాల మోపుతుందన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వలేదన్నారు.వైజాగ్ -చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ, ప్రతీ సెంటు భూమికి, ప్రతీ చెట్టుకు పరిహారం, ప్రతీ నిర్వాసితులకు ప్యాకేజీ ఇచ్చే వరకు ఇక్కడ భూములలో ఏ విధమైన పనులు చేపట్ట వద్దని కోరారు. భూములు సేకరించేటప్పుడు అధికారులు ఇచ్చిన హామీలను అన్నీ అమలు చేయాలని, నిర్వాసితులు చేసుకున్న ప్రతీ దరఖాస్తు పరిష్కారం చేయాలని కోరారు. నక్కపల్లి మండలంలో సేకరించిన భూములలో బల్క్ డ్రగ్స్, రసాయన, ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయొద్దన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎం.రాజేష్, నాయకులు బి.రాము, ఆర్.అప్పారావు, టి.నరసింహామూర్తి, ఆర్.ఈశ్వరరావు, చిన్నమ్మలు, లక్ష్మి, ఎ.అప్పలరాజు పాల్గొన్నారు.

ములగాడ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీటికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా స్ఫూర్తిఓ పోరాటం చేయాల్సిన అవసరం ఉందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పి.జగ్గునాయుడు పిలుపునిచ్చారు శుక్రవారం అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హెచ్‌పిసిఎల్ గేట్ వద్ద క్విట్ కార్పొరేట్, సేవ్ ఇండియా నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ, పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికచట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికులను యాజమాన్యాలకు కట్టుబానిసలుగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు. పంటలకు గిట్టుబాటు ధరలేక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కల్పించిందని దుయ్యబట్టారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఽ.సత్యన్నారాయణ మాట్లాడుతూ హెచ్‌పిసిఎల్ సామర్థ్యంతోపాటు సంపద పెరిగినా కార్మికుల బతుకులు మారలేదని, వారికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.పెంటారావు అధ్యక్షతన నిర్వహించిన నిరసనలో ఎఐటియుసి జిల్లా కార్యవర్గసభ్యులు కె.సత్యాంజనేయులు, జిల్లా నాయకులు జి.రాంబాబు, సిఐటియు మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి, హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్పదర్శి జి.నరేష్ , సిఐటియు కార్యకర్తలు రాజేష్, రామకృష్ణ, ప్రశాంత్, రాజు హరి నీలయ్య రాము, సంజీయ్ మహేంద్ర, ఎఐటియుసి కార్యకర్తలు సత్తిబాబు, అప్పలరెడ్డి పాల్గొన్నారు.

పెందుర్తిలో నిరసన చేపడుతున్న ఐద్వా నాయకులు

గాజువాక : క్విట్ కార్పొరేట్, సేవ్ ఇండియా నిరసనలో భాగంగా ఐద్వా ఆధ్వర్యంలో అక్కిరెడ్డిపాలెం హైవే వద్ద మహిళలందరూ క్విట్ డ్రగ్స్ అంటూ నిరసన చేపట్టారు. ఐద్వా జిల్లా కార్యదర్శి వై. సత్యవతి మాట్లాడుతూ మహిళలపై వేధింపులు, ఆఘాయిత్యాలకు కారణమైన గంజాయి, డ్రగ్స్, మద్యంపై నాటి క్విట్ ఇండియా స్ఫూర్తితో ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు కామేశ్వరి, సంతోషం, డి.రమణమ్మ, శ్రీలక్ష్మి, జి మణి, మాధురి, లక్ష్మి, అనసూయ, యశోద, ఎస్ఎఫ్ఐ సాయి కుమార్ పాల్గొన్నారు..

గాజువాక : నాలుగు లేబర్‌కోడ్లు, నల్ల సాగుచట్టాలను రద్దు చేయాలని, ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్‌తో వడ్లపూడి రైల్వే వేగన్ వర్క్‌షాప్ దగ్గర, శ్రీనగర్ సెంటర్‌లో,అక్కిరెడ్డిపాలెం జంక్షన్‌లో సిఐటియు ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలన్నారు. క్విట్ ఇండియా స్ఫూర్తితో వీటిని సాధించుకుందామన్నారు. సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎ.లోకేష్ డివిజన్ నాయకులు ఎం రాంబాబు, ఎం రాజేంద్రప్రసాద్, కే కిరీటం, బి.శ్రీను కె.అవతారం, వి.రాజు, వి వెంకటేశ్వరరావు, గణేష్ పాల్గొన్నారు.

పెందుర్తి : మహిళలపై హింస, వేధింపులకు కారణమైన మద్యం, గంజాయి, డ్రగ్స్‌పై క్విట్ ఇండియా స్ఫూర్తితో పోరాడదామని ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ పిలుపునిచ్చారు. :పెందుర్తి జోన్ కార్మిక నగర్‌లో నిర్వహించిన నిరసనలో ఐద్వా జిల్లా నాయకులు బి.రమణి, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు మౌలాలి, సిఐటియు నాయకులు అప్పలనాయుడు, ప్రభుదేవా, ఈశ్వరరావు, పద్మ,మహాలక్ష్మి, పూర్ణ పాల్గొన్నారు. స్లీపర్ కంపెనీ వద్ద చేపట్టిన నిరసనలో సిఐటియు నాయకులు జి శంకర్రావు, కెఎంఎల్ నాయుడు, జి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం, గాజువాకల్లో నిరసన చేపడుతున్న ఐద్వా నాయకులు, సిఐటియు నేతలు

డ్రైయినేజీల్లో నిలిచిన మురుగునీరు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని పప్పుశెట్టిపాలెం పంచాయతీ ఎస్సీ కాలనీలో డ్రైనేజీలో మురుగు నీరు, పూడికలు తొలగించాలని కాలనీ వాసులు కోరారు. తలుపులమ్మతల్లి గుడికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువల్లో బాగా పూడిక పోయాయి. కాలువల్లో మురుగునీరు నిలిచి పోవడంతో రోగాలు వచ్చే అవకాశం ఉందని కాలనీ వాసులు తెలిపారు. ఎక్కడికక్కడి నిలిచి దుర్గంధం వెలువడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి డ్రైనేజీల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని కోరుతున్నారు.

నిలువ ఉన్న మురుగు నీరు